చిన్నారుల ఆసక్తిని గుర్తించి శిక్షణ ఇవ్వాలి

సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల జాతీయ సంస్థ డైరెక్టర్ డా.శ్రీకాంత్ శర్మ

శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వర్క్‌షాపు ముగింపులో మాట్లాడుతున్న సూక్ష్మ ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల జాతీయ సంస్థ డైరెక్టర్ డా.శ్రీకాంత్ శర్మ

బంజారాహిల్స్,మార్చి 23: కేవలం చదువులోనే కాకుండా చిన్నారులకు ఇష్టమైన సృజనాత్మక ఆసక్తిని గుర్తించి శిక్షణ అందిస్తే మంచి ఫలితాలు వస్తాయని సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమల జాతీయ సంస్థ డైరెక్టర్ డా.శ్రీకాంత్ శర్మ అన్నారు. బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రముఖ కార్టూనిస్ట్ డా.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్టూనింగ్ డ్రాయింగ్, పెయింటింగ్ వర్క్‌షాపు ముగింపు ఉత్సవాల్లో భాగంగా శ్రీనగర కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా.శ్రీకాంత్‌శర్మ మాట్లాడుతూ.. పిల్లల్లో ఉన్న జిజ్ఞాసన, సృజనాత్మకతను బయటకు తీసేందుకు వారికి కళల్లో శిక్షణ అందించడం ఎంతో ముఖ్యమన్నారు.

కళల్లో ప్రవేశం ఉన్న విద్యార్థులు చదువులో కూడా మంచి ఫలితాలు చూపిస్తారని పేర్కొన్నారు. వేసవిసెలవుల్లో ప్రతి ఒక్కరికీ ఏదో ఒక రకమైన కళలో శిక్షణ ఇప్పించేలా తల్లిదండ్రులు ప్రయత్నించాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

రేపు రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలి

హిమాయత్ నగర్,మార్చి23: రాష్ట్రంలోని రైతుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తృతీయ మహాసభలు నిజామాబాద్ పట్టణంలో ఈ నెల 25 నుంచి జరుగుతాయని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్రం తీసుకొచ్చిన జాతీయ వ్యవసాయ విధాన మార్కెట్ ముసాయిదాను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు పండించే పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయడంతో పాటు పంటలకు బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు.కౌల్ రైతులకు ప్రభుత్వ పథకాలన్నింటినీ వర్తింప జేయాలన్నారు.ఈ మహాసభలకు రైతులు అధిక సంఖ్య ల్లో వచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

ఆస్తిపన్ను చెల్లించి..అభివృద్ధికి కృషి చేయాలి

- యూసుఫ్‌గూడ ఆస్తిపన్ను టార్గెట్ రూ. 36.47 కోట్లు
- ఇప్పటి వరకు వసూలైంది రూ.23.97 కోట్లు
- ఇంకా రావాల్సింది రూ. 12.50 కోట్లు
- మిగిలింది మరో 8 రోజులే.

జూబ్లీహిల్స్,మార్చి 23: ఆస్తిపన్ను చెల్లింపులకు మరో 8 రోజులు మాత్రమే గడువు ఉండడంతో లక్ష్యాన్ని చేరేందుకు జీహెచ్ఎంసీ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. ఈ ఏడాది (2024-25) యూసుఫ్‌గూడ సర్కిల్ టార్గెట్ రూ. 36.47 కోట్లు కాగా ఇప్పటి వరకు రూ.23.97 కోట్లు మాత్రమే వసూలైంది. అధికారులు 100 శాతం ఆస్తిపన్ను వసూలుకు కసరత్తు చేస్తున్నారు. యూసుఫ్‌గూడ సర్కిల్ లో 44 వేల మంది ఆస్తిపన్ను చెల్లించాల్సి వుండగా ఇప్పటి వరకూ 26657 మంది మాత్రమే ఆస్తిపన్ను చెల్లించారు. జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ లోని యూసుఫ్‌గూడ, వెంగళరావు నగర్, రహమత్ నగర్, బోరబండ, ఎర్రగడ్డ వార్డులలో ఇంకా 17343 మంది రూ.12.50 కోట్ల ఆస్తిపన్ను చెల్లించాల్సి వుంది. ఓటీఎస్‌తో పాత బకాయిలపై 90 శాతం వడ్డీ మాఫీ చేస్తున్న అధికారులు ఇప్పటికే ఆస్తిపన్ను చెల్లించని మొండి బకాయిదారులపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో సర్కిల్‌ను 9 డాకేట్స్‌గా చేసి ఏఎంసీ లు, సూపరిండెండెంట్‌లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు బృందాలుగా ఆస్తిపన్ను వసూలు చేపడుతున్నారు.



స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పెండింగ్‌లో ఉన్న ఆస్తిపన్నును వసూలు చేస్తున్న అధికారులు

ఆస్తిపన్ను చెల్లించకుంటే చర్యలు.. జాకియా సుల్తానా – డీసీ

ఆస్తిపన్ను సకాలంలో చెల్లించకుంటే చర్యలు తీసుకుంటాం. గడువులోపు బకాయిలు చెల్లించకుంటే సంబంధిత ఆస్తులు జప్తు చేస్తాం. వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌లో భాగంగా వడ్డీపై 90 శాతం తగ్గింపు పథకాన్ని సద్వినియోగం చేసుకుని పాత బకాయిలతో పాటు ఆస్తిపన్ను పూర్తిగా చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. మార్చి 31 వరకు ఉన్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

డీ లిమిటేషన్‌పై తొందర వద్దు

– ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.కేశవరావు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు

బంజారాహిల్స్,మార్చి 23: దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కేలా జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్రప్రభుత్వం తొందరపాటుగా వ్యవహరిస్తే అనేక సమస్యలు వస్తాయని రాష్ట్రప్రభుత్వ సలహాదారు డా.కే. కేశవరావు అన్నారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని తన నివాసంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కే.కేశవరావు మాట్లాడుతూ..2006లో డీ లిమిటేషన్ నిర్వహించిన సమయంలో అనేక ఇబ్బందులు ఎదురవ్వడంతో రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యను పెంచకుండా ఉన్న సీట్లనే సర్దుబాటు చేశామన్నారు. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం డీ లిమిటేషన్ ప్రక్రియను జనాభా ప్రాతిపదికన నిర్వహించాలన్న ఆలోచన చేస్తుండడంతో దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్నరాష్ట్రాలైన పంజాబ్, ఒరిస్సా రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం తలెత్తిందన్నారు.

తమిళనాడు రాష్ట్రంలో నిర్వహించిన దక్షిణాది సీఎంల సమావేశంతో దేశవ్యాప్తంగా చర్చ ప్రారంభమైందన్నారు. డీలిమిటేషన్ అంశంపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వ్యాఖ్యలు అవగాహన రాహిత్యాన్ని సూచిస్తున్నాయన్నారు.

మణికొండ మల్లన్న స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పి కార్తీక్‌రెడ్డి తదితరులు

బీరప్ప సదన భవనాన్ని ప్రారంభిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు

మణికొండలో ఘనంగా మల్లన్న కళ్యాణం

– బీరప్ప సదనాన్ని ప్రారంభించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

–పెద్ద ఎత్తున హాజరైన ప్రముఖులు

మణికొండ, మార్చి 23 : మణికొండ మున్సిపాలిటీలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మల్లన్న స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవోపేతంగా జరిగింది. ఒగ్గు రాజుల మంత్రోచ్ఛరణలతో పాటు మల్లన్న స్వామి భ్రమరాంబిక ఊరేగింపుతో మొదలైన ఉత్సవాలు స్వామివార్ల కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మణికొండ గ్రామస్తుల ఆధ్వర్యంలో స్వామివారికి బోనాలు సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు.

బీరప్ప సదన భవనం ప్రారంభం

మణికొండ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన బీరప్ప స్వామి సదన భవనాన్ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మల్లన్న కళ్యాణోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బండారు దత్తాత్రేయ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కురుమల సమైక్యతను చాటుతూ రాజ్యాంగంలో కల్పించిన హక్కులను సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, కనిగిరి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ నార్సింగి వ్యవసాయ కమిటీ చైర్మన్ వేణు కుమార్ గౌడ్, నార్సింగి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ కృష్ణ, మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కె నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కే రామకృష్ణారెడ్డి, శ్వేత రవికాంత్ రెడ్డి, మీనా ముత్యాలు, శైలజ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పీపుల్స్ ప్లాజాలో బిహార్ దివస్

బిహార్ ఫౌండేషన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో 'బిహార్ దివస్'పేరుతో నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో బిహార్ దివస్ పేరుతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిహార్ రాష్ట్రం ప్రత్యేకతలను చాటుతూ ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శన అలరించింది. ఈ కార్యక్రమంలో బిహార్ అసోసియేషన్ అధ్యక్షులు హరేరాం సింగ్, మునేంద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

– ఖైరతాబాద్, మార్చి 23 :

చలివేంద్రం ప్రారంభం

వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని శాకత్‌నగర్‌లో నంద్యాల నాగయ్య హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొనారు.– బంజారాహిల్స్,మార్చి 23:

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అత్తాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 2014-2015లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం నలంద నగర్ ఏనుగుల మైసమ్మ దేవాలయం పరిధిలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువు చెప్పిన గురువులను శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ఆడి పాడి అందరినీ అలరించారు. పాఠశాలలోనీ నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. – బండ్లగూడ, మార్చి 23

ఆశ్రయ్ ఆకృతి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

బంజారాహిల్స్,మార్చి 23: చిన్నపిల్లల్లో వినికిడి సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఆశ్రయ్ ఆకృతి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. పుట్టినప్పటినుంచి రెండేళ్లలోపు వినికిడి సమస్యలు గుర్తించేలా తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని ఆశ్రయ్ ఆకృతి సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గోపరాజు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆశ్రయ్ ఆకృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వినికిడి పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని, బేరా టెస్ట్, ఫ్యూర్ టోన్ ఆడియోగ్రఫీ, స్వీచ్ థెరపీ,. కాంక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు ఉచితంగా చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో చిన్నారులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఇవ్వడంతో పాటు హియరింగ్ ఎయిడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆడియాలజిస్టులు సాహితి,భార్గవ్ పాల్గొన్నారు.

వినికిడి సమస్యలపై ఫిలింనగర్‌లో బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఆశ్రయ్ ఆకృతి సంస్థ ప్రతినిధులు

టీఎన్‌జీవోస్‌కాలనీలో.. ఇఫ్తార్

మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మధుబన్, టీఎన్‌జీవోస్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్వర్, టి.ప్రేమ్‌గౌడ్, అతహుల్లా, తదితరులున్నారు. – మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 23

స్పా నిర్వాహకులపై కేసు నమోదు

బంజారాహిల్స్,మార్చి 23: నిబంధనలు ఉల్లంఘిస్తున్న స్పా నిర్వాహకులపై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళ్తే..ఫిలింనగర్ రోడ్డు నంబర్ 5లోని అర్బన్ రిట్రీట్ పేరుతో కొనసాగుతున్న స్పాలో క్రాస్ మసాజ్ చేస్తున్నారన్న సమాచారంతో పోలీసులు సోదాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా నిర్వాహకులు స్పా నడిపిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సీసీ కెమెరాలు లేకపోవడం, ప్రొఫెషనల్ థెరపిస్ట్ లేకపోవడం, పనిచేస్తున్న యువతులను తరచూ మార్చడం, కస్టమర్ల పేర్లను నమోదు చేయకపోవడం తదితర ఉల్లంఘనలు జరుగుతున్నట్లు గుర్తించిన పోలీసులు నిర్వాహకుడు అక్షయ్ బోరా మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పనిచేస్తున్న సంస్థకు టోకరా

బంజారాహిల్స్,మార్చి 23: పనిచేస్తున్న సంస్థలో నగదుతో పాటు ల్యాప్‌టాప్ తీసుకెళ్లిపోయిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే..ద్వారకాపురి కాలనీలో నివాసం ఉంటున్న చిలమకూరు నాగభరణ్ అనే వ్యాపారి బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 2లో పంచకట్ట దోశ పేరుతో హోటల్ నిర్వహిస్తుంటారు. దానిలో రెండునెలలుగా ఒడిశాకు చెందిన శుభమ్ షెట్టి అనే వ్యక్తి స్టోర్ కీపర్‌గా పని చేస్తున్నాడు.ఈనెల 21న తెల్లవారుజామున హోటల్‌కు వచ్చిన శుభమ్ షెట్టి అక్కడున్న ల్యాప్‌టాప్‌తో పాటు రూ.50వేల నగదు తీసుకుని సొంతూరికి వెళ్లిపోయాడు.

ఈ మేరకు నిర్వాహకుడు నాగభరణ్ ఆదివారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మణికొండ కేపీఆర్ కాలనీ అధ్యక్షుడిగా గంగాధర్

కేపీఆర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గంగాధర్‌ను సన్మానిస్తున్న కాలనీవాసులు, నాయకులు

మణికొండ, మార్చి 23 : మణికొండ మున్సిపాలిటీ కేపీఆర్ కాలనీ సంక్షేమ సంఘం అసోసియేషన్ నూతన పాలకవర్గం ఆదివారం కాలనీవాసుల సమక్షంలో ఏర్పాటు చేశారు. కాలనీ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఈ. గంగాధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా శేషు, రాజశేఖర్ , గణేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా సింహ రాజారెడ్డి, ఉప కార్యదర్శిలుగా లక్ష్మీ నారాయణ, రాంబాబు ట్రెజరర్ వేణు , సలహాదారులు, పాలకవర్గం సభ్యులను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణారెడ్డి, నాయకులు సిద్దప్ప, మాజీ సర్పంచ్ యాలాల నరేష్, శ్రీరాములు, రవికాంత్ రెడ్డి, రాజి రెడ్డి, మాజీ అధ్యక్షులు రమణారెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణాలను కాపాడండి



రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను అందజేస్తున్న నిర్వాహకులు

బండ్లగూడ, మార్చి 23. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతిని పురస్కరించుకొని హైదర్షాకోట్ భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు హరీశ్ మాట్లాడుతూ ఇక్కడ సేకరించిన రక్త నిధిని తలసేమియా వ్యాధిగ్రస్తులకు అందజేస్తామన్నారు. సామాజిక బాధ్యతతో రక్తదానతతో బాధపడుతున్న తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకునేందుకు ముందుకు వచ్చి రక్తదానం చేసిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, సామాజిక వేత్త రాంప్రసాద్, హరీశ్‌గౌడులు తదితరులు పాల్గొన్నారు.

గాండ్ల కులస్తులను విస్మరిస్తున్న పాలకులు

సమావేశంలో మాట్లాడుతున్న జయదత్ క్షీరసాగర్

ఖైరతాబాద్, మార్చి 23 : సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురైన గాండ్ల కుల సంక్షేమాన్ని పాలకులు విస్మరించారని అఖిల భారతీయ తాయిలిక్ సాహు మహాసభ జాతీయ అధ్యక్షులు జయదత్ క్షీరసాగర్ అన్నారు. సోమాజిగూడ జాఫర్ అలీబాగ్‌లో ఆ సంఘం కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా తేలీ, సాహు సమాజానికి సరైన గుర్తింపు లేదని, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించే వారు కరువయ్యారన్నారు.త్వరలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించి తమ సత్తా చాటుతామన్నారు. ఈ సమావేశంలో సం ఘం ప్రధాన కార్యదర్శి రాంలాల్, కోశాధికారి అమరేందర్, జాతీయ మహిళా అధ్యక్షులు అబా సాహు, శాసనసభ్యులు సందీప్ సాహు, తోషల్ సాహు, నారాయణ సాహు పాల్గొన్నారు.

కిస్మత్‌పూర్ భగత్ సింగ్‌యూత్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా నరసింహారెడ్డి

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ భగత్ సింగ్ యూత్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కమలపల్లి నరసింహారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నరసింహారెడ్డిని భగత్ సింగ్ యూత్ క్లబ్ సభ్యులు సన్మానించి అభినందించారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ..తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తూ భగత్ సింగ్ యూత్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

– బండ్లగూడ, మార్చి 23

వాటర్‌వర్క్స్‌లో స్పెషల్ ఆఫీసర్లను నియమించాలి

జి. లక్ష్మీనారాయణ

అబిడ్స్, మార్చి 23 : వాటర్‌వర్క్స్ డిపార్ట్ మెంటులో సీనియర్ ఆఫీసర్ల పదవులు ఖాళీగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటర్‌వర్క్స్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు జి. లక్ష్మీనారాయణ అన్నారు. గుడిమల్కాపూర్‌లో ఆయన మాట్లాడుతూ.. కొంత కాలంగా పలు డివిజన్లో సీనియర్ ఆఫీసర్లు లేకపోవడంతో ఒకే అధికారి పలు డివిజన్లో బాధ్యతలను నిర్వహించాల్సి వస్తోందని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని అన్ని డివిజన్లకు స్పెషల్ ఆఫీసర్లను

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

అడ్డగుట్ట, మార్చి 23 : ఎండాకాలం లో ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. డివిజన్ పరిధిలోని డీ సెక్షన్‌లో ప్రజల సౌకర్యార్థం పవర్ బోర్‌ను ఏర్పాటు చేశా రు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాల శ్రీనివాస్, మనోహర్, శ్రీనివాస్‌గౌడ్, అమర్ బా న్సుడే, దేవయ్య, నర్సింగ్ పాల్గొన్నారు.

'భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి'

రాంకోఠిలోని భగత్‌సింగ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

శంషాబాద్ మున్సిపాలిటీ కాపుగడ్డలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు డైరక్టర్ ప్రదీప్‌రెడ్డి, తదితరులు

హిమాయత్ నగర్ , మార్చి23: కేంద్రం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానంను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాంకోఠిలోని భగత్ సింగ్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన విప్లవ పోరాట యోధుడు భగత్‌సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చి జయంతి, వర్ధంతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నేతలు వంశీవర్ధన్ రెడ్డి,అన్వర్, హరీశ్, అరుణ్, నాగుల జ్ఞానేశ్వర్, ప్రవీణ్, నితిన్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధి కోసం కృషి చేయాలి

శంషాబాద్ రూరల్ : స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు డైరక్టర్ కొలన్‌ప్రదీప్‌రెడ్డి సూచించారు. ఆదివారం శంషాబాద్ పట్టణంలోని కాపుగడ్డలో చలివేంద్రి రాజామల్లరెడ్డి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కొలన్ రమణారెడ్డి,రంగారెడ్డి,కరుణాకర్‌రెడ్డి, బంటిరెడ్డి,వీరేందర్‌రెడ్డి, రూపేష్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, పెంటారెడ్డి, చందురెడ్డి,పెంటారెడ్డి పాల్గొన్నారు.

భరతమాత కోసం ప్రాణాలు అర్పించిన విప్లవవీరుడు భగత్ సింగ్

వెంగళరావునగర్: దేశం కోసం అలుపెరుగని పోరాటం చేసిన విప్లవ వీరుడు భగత్ సింగ్ స్ఫూర్తిదాయకమని కన్జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జాతీయ కార్యదర్శి పి.వి. రవిశేఖర్ రెడ్డి అన్నారు. భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని పంజగుట్ట డివిజన్ వెంకటరమణ కాలనీలో భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నర్సింగ్, సెక్రటరీ గంగులు, సభ్యులు నాగేష్,బాబులేష్,నాగేందర్,రెహాన్,నాగరాజు,భరత్, మోజెస్,పాల్గొన్నారు

మహనీయులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

అమరవీరులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఓల్డ్ కర్నూల్ రోడ్డు ప్రాంతంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్ ఉపాధ్యక్షులు రమేష్‌రెడ్డి తదితరులున్నారు.

భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డాక్టర్ రవి శేఖర్ రెడ్డి తదితరులు

నిమ్స్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నిమ్స్ దవాఖాన మొదటి పరిపాలన విభాగం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. మాజీ మెడికల్ సూపరిండెండెంట్లు డాక్టర్ పులిజాల సత్యనారాయణ, డాక్టర్ ఇందిరా వెంకట్రామన్ తదితరులు హాజరై తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్, డాక్టర్ కృష్ణా రెడ్డి, డాక్టర్ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

*– ఖ